## అభినవ్ నగర్ మురుగునీటి సమస్యకు చెక్

- మరమ్మతులు చేసిన జీహెచ్ఎమ్సీ, హైడ్రా సిబ్బంది

**సికింద్రాబాద్, అక్టోబర్ 08 (సిద్దిపేట పవర్ ):**

సికింద్రాబాద్ పద్మారావునగర్ లోని అభినవ్ నగర్ కాలనీలో గత కొద్ది రోజులుగా రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. బుధవారం జిహెచ్ఎంసి, హైడ్రా సిబ్బంది వచ్చి డ్రైనేజీ కాల్వల్లోని చెత్తా, చెదారాన్ని మెషిన్ల సాయంతో తొలగించారు. డ్రైనేజీ పనులను జీహెచ్ఎమ్ సీ డీఈ మహేశ్, ఏఈఈ చైతన్య లు పర్యవేక్షించారు. గత కొంత కాలంగా నెలకొన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, అభినవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రపాల్ రెడ్డి లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



## కల్వకుంట్ల కవిత తో జాగృతి వైస్ ప్రెసిడెంట్ భేటి

- మరోసారి పదవినిచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పిన వరలక్ష్మి

**సికింద్రాబాద్, అక్టోబర్ 08 ( సిద్దిపేట పవర్):**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అద్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ జాగృతి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మంచాల వరలక్ష్మి బుధవారం ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసం ఉంచి, మరోసారి తెలంగాణ జాగృతి వైస్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చినందుకు కల్వకుంట్ల కవిత కు పుష్పగుచ్చం అందించి, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కవితకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు కాలంలో రెట్టింపు ఉత్సాహం, సేవా భావంతో తెలంగాణ జాగృతి తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని డా.మంచాల వరలక్ష్మి పేర్కొన్నారు.



## బొడ్రాయి. ఉత్సవాలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 8 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఊరువాడ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సకల్పంతో గ్రామస్తులంతా కులమత బేధాలు లేకుండా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. భూలక్ష్మీదేవి ఆలయ పరిధిలో 3 రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగునున్నాయిఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాలువ లింగం ( జర్నలిస్టు) రాజమల్లు. వడ్లకొండ శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు



## దుబ్బాక జెడ్పిటిసి సీటు ఏ పార్టీకి కైవాసము వేచి చూడాలి

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 8 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రధాన పార్టీ బరిలో పోటీలో నేను అంటే నేను అనే నాయకులు నేడు బి ఫామంకోసం తమ గుండెల్లో గుబులు. అమ్మో పార్టీ జెండాలు మోసి తమ భుజాలు కాయలు కాషాయం కానీ ఇప్పుడు జెడ్పిటిసి. ఎంపీటీసీ బి ఫారం ఎవరికి వస్తుంది అనే ప్రధానంగా పార్టీల నాయకుల్లో ఒక ఆలోచన కంటి చూపులో ఎదురుచూపు గా పడిగాడ్పులు కాస్తున్న నాయకులు. దుబ్బాక గడ్డపై ఎజెండా ఎగురవేస్తారుఅనే అంశంపై పార్టీలో పెద్ద చర్చగా మారింది. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి ఏర్పడింది.




## గజ్వేల్ లో మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం

- గజ్వేల్ లో మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం
- ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**



గజ్వేల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ పంజాల రాజు గౌడ్ మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పంజాల రాజు గౌడ్ గజ్వేల్ మండల్ దౌల్తాబాద్ మండలం ఈ రెండు మండలాలకు రిలయన్స్ ప్రోడక్ట్ కూల్ డ్రింక్స్ డిస్ట్రిబ్యూటర్ గా తీసుకున్న రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాబోయే రోజులలో రెండు మండలాల కాకుండా సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ గా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,టి పి సి సి ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి, ఉప్పల ప్రవీణ్, శ్రీనివాస్, రాచమల్ల బంగారి రెడ్డి, సిద్దిపేట జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు శెట్టిపల్లి అనిల్ రెడ్డి , తూప్రాన్ మండల్ యువజన అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, మనోహరాబాద్ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సాహిత్యం భావి సమాజానికి శుభ సూచకం

**సిద్దిపేట, అక్టోబర్ 8:**

తెలంగాణాలో బాల సాహిత్య ఉద్యమం నడుస్తున్నదని, ఇది రేపటి సమాజానికి శుభ సూచకమని ,బాలలు అద్భుతంగా రచనలు చేస్తున్నారని,విద్యార్థులు తమ పరిసరాలలోని అంశాలనే ఇతివృత్తాలుగా చేసుకుని కథలు వ్రాసి మంచి పేరు తెచ్చుకోవాలని,మన మాతృ భాష కు ప్రాధాన్యత నివ్వాలని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య అన్నారు. బుధవారం రోజున సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సుగుణ సాహితి సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది బాలల కథల పోటి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,27 మంది విద్యార్థులకు నగదు బహుమతులు,అభినందన పత్రములు అందించారు. అనంతరం విద్యార్థులను కథలు వ్రాసెలా ప్రోత్సహించిన 29 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.సుగుణ సాహితి సమితి అధ్యక్షులు మొసర్ల మాధవరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డా. మట్ట సంపత్ కుమార్ రెడ్డి,కన్వీనర్ భైతి దుర్గయ్య,బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ ,కోహెడ మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య,,బాల సాహితి వేత్త కందుకూరి భాస్కర్, ఎన్నారై మొసర్ల జానకీ, బాల సాహిత్య రచయిత గుండ్ల రాజు, కవి వేల్పుల రాజు ప్రసంగించారు.ఇందులో జిల్లా లోని ఉపాధ్యాయులు , విద్యార్థులు తల్లిదండ్రులు ,బాల సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధిలో యువత పాత్రే కీలకము

- యువ నాయకులు బంగారీగల్ల కిరణ్

**చేర్యాల అక్టోబర్ 8 (సిద్దిపేట పవర్)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామాభివృద్ధిలో వారి పాత్ర కీలకంగా ఉండాలని యువ నాయకులు బంగారు గళ్ళ కిరణ్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని తెలిపారు, ఒక పౌరునికి ఓటు హక్కు అనేది వజ్రాయుధం అని, దానిని మన గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడే నాయకుని కోసం వినియోగించుకోవాలి అని కిరణ్ తెలిపారు



## మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

- అక్షరను అభినందించిన ఎస్.సి, ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 8 :**

నగరానికి చెందిన యాతాకుల అక్షర మెడికల్ రెండవ దశ నీట్ కౌన్సిలింగ్లో ఎంబీబీఎస్ సీటు సాధించి కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తన కార్యాలయంలో అక్షరను సన్మానించి, ఆమె తల్లిదండ్రులైన అశోక్ ఉపేంద్రలను అభినందించారు. అక్షరను భవిష్యత్తులో సమాజానికి, ముఖ్యంగా పేదలకు సేవ చేయగల డాక్టర్గా తీర్చిదిద్దాలని సూచించారు.అక్షర తల్లిదండ్రుల కల నిజమవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేసిన వెంకటయ్య, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మల్లారెడ్డి వైద్య కళాశాలలో మెడికల్ సీటు సాధించిన అక్షరను యూసఫ్ బాబు, జగదీశ్వర్ రెడ్డి, గుండం రాజా మహేందర్ రెడ్డి, అన్నారెడ్డి కృష్ణ రెడ్డి తదితరులు మరియు బంధువులు, సన్నిహితులు స్నేహితులు అభినందించారు.



## దుబ్బాక జెడ్పిటిసి బి.ఎస్.పి అభ్యర్థి బరిలో మ్యాదరి నర్సింలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 9 ప్రతినిధి**

స్థానిక ఎన్నికలకు బహుజన్ సమాజ్ పార్టీ(BSP)సిద్ధం బహుజన్ సమాజ్ పార్టీ(BSP) దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు బండ నర్సింలు అన్ని స్థానాల్లో పోటీకి మేం సిద్ధం అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మా బహుజన్ సమాజ్ పార్టీ(BSP) అన్ని స్థానాలలో పోటీ చేస్తుంది అని మా పార్టీ ఏనుగు గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. బహుజన ప్రజలైన బిసి, ఎస్సీ,, ఎస్టి మైనార్టీలు ఓటు అనే ఆయుదాన్ని అమ్ముకోకుండా సరైన విధంగా ఓటు వేయాలని అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధినేత కుమారి మాయావతి గారి నాయకత్వంలో తమ పార్టీ అభ్యర్థులుగా పోటీ బరిలో ఉండి ప్రతి స్థానాల్లో పోటీ చేస్తామని వారు అన్నారు ప్రజలకు అగ్రకుల పార్టీల మీద నమ్మకం పోయింది. అగ్రకుల పార్టీ లు ఎన్ని వచ్చిన మా బ్రతుకులు మారవు అని ప్రజలు గ్రహించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ(BSP) నీ గెలిపించే విధంగా ప్రజలతో మమేకమై వారిని ఓటు చైతన్యం చేస్తామని అన్నారు.



## ముగిసిన పద్మశాలి సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి పద్మశాలి సంఘం ఎన్నికలలో భాగంగా బుధవారం వరకు నామినేషన్ ప్రక్రియ పూర్తిఅయిన సందర్భంగా ప్రముఖ న్యాయవాది టీవైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నికల అధికారి టి.రాజు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి సంఘం ఎన్నికల పర్వం మొదలైందని, పద్మశాలి సంఘం, అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోశాధికారి కార్యదర్శి, ప్రధానకార్యదర్శి, పదవులకు నామినేషన్లు వచ్చాయని, నామినేషన్ ప్రక్రియ పూర్తయిందని అలాగే నామినేషన్ ఉపసంహరణ శుక్రవారం, శనివారాలవరకు గడువు ఉందని అన్నారు. తదుపరి పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయిస్తామని తెలిపారు. అధ్యక్ష పదవికి నాలుగు నామినేషన్లు అలాగే మిగతా పదవులకు రెండేసి నామినేషన్లు వచ్చాయని, ఈ ఎన్నికలు పద్మశాలి సంఘం ప్రత్యేక ఎలక్షన్ కమిటీ పకడ్బందీగా ఎన్నికలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు . సంఘంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి తలకొక్కుల రాజు, కమిటీ సభ్యులు గాడిపల్లి భాస్కర్, న్యాయవాది కాళీ ప్రసాద్, స్వర్గం రాజేశం, స్వర్గం చంద్రయ్య, గుండు కృష్ణ, గాడిపల్లి పెంటయ్య , అలాగే పోటీ దారులు తలకోక్కుల దుర్గప్రసాద్, వల్లం దాసు సత్యనారయాణ, గాడిపల్లి శ్రీనివాసు, బొల్లి బత్తుల దేవదాసు, కోట కిషోర్, తుమ్మ నర్సింలు, గాడిపల్లి విజయ్ కుమార్, ఎల్లంరాజు, సబ్బని నరేశ్ బాబు, పాతికంటి శ్రీనివాసు, దేవసాని హనుమాన్ దాస్, పద్మశాలి యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, శివసాగర్, నల్ల శివ కుమార్, పెంటయ్య, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి BRR ఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక సాయం

**కొమురవెల్లి, అక్టోబర్ 8 (సిద్దిపేట పవర్)**

కొమురవెల్లి మండలం గౌరాయిపల్లి గ్రామానికి చెందిన మాట్ల బాలయ్య కుమారుడు మాట్ల సాయి గారు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 3 రోజుల కిందట మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరామర్శించడం జరిగింది .మృతుడి కుటుంబానిక BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఏ ఆపద ఉన్న నేనున్నాను అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు మరియు BRR ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## స్కందగిరిలో ప్రారంభమైన తెలంగాణ వేద విద్వాన మహాసభలు

- శ్రీజనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్, అక్టోబర్ 08 ( సిద్దిపేట పవర్ ) :**

శ్రీ జనార్ధన ఆనంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవ వేడుకల సందర్భంగా 25వ శ్రీ తెలంగాణ వేద విద్వాన మహాసభలు బుధవారం స్కందగిరి శ్రీ సుబ్రమణ్య స్వామి స్వామి ఆలయ ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, క్షేత్ర పూజలు నిర్వహించిన స్కందగిరి ఆలయ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం దంపతులు, వేదపండితులు మహాసభలను ప్రారంభించారు. పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీస్వామి అనుగ్రహ భాషణంలో వేదం, దాని విశిష్టత, సమాజ అభివృద్ధికి పలు విషయాలను ఆయన వివరించారు. శ్రీజనార్ధన ఆనంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ చైర్మన్ తూములూరి సాయినాథ శర్మ,ప్రధాన కార్యదర్శి బ్రహ్మానంద శర్మ, వేద పాఠశాల విద్యార్థులు, దర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు. ఈ మహాసభలు ఈనెల 12 వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

